## టీడీఎస్, టీసీఎస్‌లపై అవగాహన పెంచుకోవాలి

● ఐటీ కమిషనర్ మేఘనాథ్ చౌహాన్

నల్లగొండ, అక్టోబర్ 28: ట్యాక్స్ డిటెక్స్ సోర్స్ (టీడీఎస్), ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్)లపై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని ఐటీ కమిషనర్ మేఘనాథ్ చౌహాన్ అన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శనివారం టీడీఎస్, టీసీఎస్‌పై ఉద్యోగులకు కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌తో కలిసి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు టీడీఎస్, టీసీఎస్ రిటర్న్ చేసేటప్పుడు అవగాహన కలిగి ఉంటే మంచిదన్నారు. అంతకు ముందు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఐఆర్‌ఎస్ అధికారులు నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు నార్కట్ పల్లిలోని వెనకబడిన తరుగతులు గురుకుల పాఠశాలలో పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధికారులు అరవిందక్షన్, అదితి గోయల్, సుధాకర్ నాయక్, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీపీవో విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐటీ కమిషనర్ మేఘనాథ్ చౌహాన్

## రైస్ మిల్లుల వేబ్రిడ్జి తూకాల్లో తేడాల్లేవ్

● తూనికల, కొలతల శాఖ జిల్లా అధికారి రామకృష్ణ

మిర్యాలగూడ, అక్టోబర్ 28: పట్టణంలో గల నాలుగు రైస్ మిల్లుల్లోని వేబ్రిడ్జిల్లో చేపట్టిన తనిఖీల్లో తూకాల్లో ఎలాంటి తేడాలు లేవని తూనికల, కొలతల శాఖ జిల్లా అధికారి రామకృష్ణ తెలిపారు. సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ జావీద్, ఆర్ఐ సురేందర్‌సింగ్‌తో కలిసి శనివారం ఆయన సూర్య తేజ, ఆర్‌ఎస్‌వి.శివసాయి, సూర్య రైస్ ఇండస్ట్రీస్ మిల్లుల్లోని వేబ్రిడ్జిలను పరిశీలించారు. వేబ్రిడ్జిల వద్ద ధాన్యం తూకం తక్కువగా వస్తుందని ఆరోపిస్తూ ఒక రైతు ఇటీవలే నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయా రైస్‌మిల్లుల్లో తనిఖీలు చేపట్టినట్లు రామకృష్ణ చెప్పారు.


వేబ్రిడ్జిలను తనిఖీచేస్తున్న తూనికల, కొలతల శాఖ అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**
★ ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

**PLOT FOR SALE**
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

**KIDNY STONES**
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**CHANGE OF NAME**
★ I, RUGH MATH, Resident of 1-4-724, Ambedkar Chowrasta, Bodhan, Nizamabad District-503 185, TS. Changed My Name to RAGHUNATH DIDEL, S/o. Ramdeen Ram Didel.
NT-320762

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059


కల్వపాలెంలో పాలేరువాగుపై కొత్తగా నిర్మించిన బ్రిడ్జి

### ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం



పాలేరువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చేసిన కృషికి రుణపడి ఉంటాం. తాత్కాలికంగా ఉన్న రోడ్డు వర్షాలు వచ్చినప్పుడల్లా కొట్టుకుపోవడంతో ఇబ్బందులు పడ్డం. మిర్యాలగూడ, మండల కేంద్రానికి వెళ్లాలంటే బొమ్మకల్, బీమనపల్లి, ఎరుకలగుట్ట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లేవాళ్లం. ప్రస్తుతం ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో ప్రయాణ ఇబ్బందులు తొలగాయి.

● పూర్ణయ్య, స్థానికుడు, కల్వలపాలెం

# కల్వలపాలెం వాసుల కల సాకారం

● పాలేరువాగుపై పూర్తయిన బ్రిడ్జి నిర్మాణం ● తీరిన రహదారి కష్టం ● ఆనందంలో జనం

మాడ్గులపల్లి, అక్టోబర్ 28: మండలంలోని కల్వలపాలెం ప్రజల కల సాకారమైంది. పాలేరువాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్థుల నిరీక్షణకు తెరపడింది. నాలుగేండ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు పాలేరువాగు ఉధృతంగా ప్రవహించింది. దీంతో బ్రిడ్జి కొట్టుకుపోయి కల్వలపాలెం గ్రామానికి రాకపోకలు స్తంభించాయి. అప్పటినుంచి కల్వలపాలెం వాసులు చిరుమర్తి, చర్లగూడెం, బీమనపల్లి, బొమ్మకల్ గ్రామాల మీదుగా ప్రయాణం కొనసాగించేవారు. మండల కేంద్రానికి రావాలంటే బీమనపల్లి, చర్లగూడెం, బొమ్మకల్ గ్రామాల మీదుగా వెళ్లాల్సి వచ్చేది. దీంతో గ్రామస్థులు, కళాశాల విద్యార్థులు మిర్యాలగూడ వెళ్లాలంటే అవస్థలు పడేవారు. సుమారు 3కిలోమీటర్ల మేర నడిచి ఎరుకలగుట్ట మీదుగా మిర్యాలగూడకు బీమారం బస్సు ద్వారా వెళ్లేవారు. అదేవిధంగా పాములపాడు, బీమనపల్లి, చర్లగూడెం రైతులు తమ వడ్లను మిర్యాలగూడకు తరలించేందుకు పాలేరు వాగు నుంచి వెళ్లేవారు. వరద వచ్చినప్పుడల్లా ప్రయాణం నరకప్రాయంగా ఉండేది. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకోవడంతో వారు స్పందించి సమస్యను పరిష్కరించారు. స్వరాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధికి బాటలు పడ్డాయని గ్రామస్థులు చెబుతున్నారు.

### ఎమ్మెల్యే సహకారంతో..

కల్వలపాలెం గ్రామానికి సంబంధించి పాలేరువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు రూ.7.30కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. ప్రభుత్వం సుమారు రూ.7.50 కోట్ల నిధులు కేటాయించింది. దీంతో బ్రిడ్జి నిర్మాణ పనులు గత ఏడాది జనవరిలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల ప్రత్యేక నిఘా



దామరచర్ల మండల కేంద్రంలో, అడివిదేవులపల్లి మండలం బంగారుకుంటతండాలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

దామరచర్ల, అక్టోబర్ 28: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపారు. వీర్లపాలెం, వీరప్పగూడెం, దామరచర్ల, కొండ్రపోల్, పుట్టలగడ్డతండాల్లో శనివారం పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణలో కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట వాడపల్లి ఎస్ఐ రవివకుమార్ ఉన్నారు.

### అడవిదేవులపల్లిలో పోలీసు కవాతు

అడవిదేవులపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఈ కవాతు నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను పాల్గొన్నారు.


నిడమనూరులోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం

### తాసీల్దార్ కార్యాలయానికి ఎన్నికల కళ

నిడమనూరు, అక్టోబర్ 28 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎన్నికల కళను సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాత తాలూకా కేంద్రమైన నిడమనూరు తాసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేశారు. దాంతో పెచ్చులూడి, రంగు మారి ఉన్న భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టడంతో పాటు రంగులు వేయడంతో ఆకర్షణీయంగా మారింది. భవనంలో వసతులు సైతం కల్పించారు.

### రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

మాడ్గులపల్లి, అక్టోబర్ 28: పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏఓ సైదానాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం పత్తికి మద్దతు ధర రూ.7020 చెల్లిస్తుందన్నారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లకు సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధనల మేరకు రైతులు తప్పకుండా ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరి అన్నారు. బయోమెట్రిక్ నిర్ధారణ అయ్యాక మాత్ర పత్తి కొనుగోలు చేస్తామన్నారు. ఈప్రక్రియలో తొలుత రైతు వేలిముద్రలను నిర్ధారణ చేస్తారని, ఒకవేళ వేలిముద్రల ద్వారా కాకపోతే ఐరీస్ స్కానింగ్ చేయాలని సీసీఐ నిర్ణయించిందన్నారు. ఆధార్ లేనివారు పాన్‌కార్డు, ఓటరు కార్డు, బ్యాంక్ పాస్‌బుక్కు వంటి గుర్తింపు పత్రాలివ్వాలని సూచించారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 28: రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నియమావళిని తప్పక పా టించాలని మండల ఎన్నికల నోడల్ అధికారి గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని లావూడి తండా,తుంగపహాడ్, గూడూరు, వెంకటాద్రిపాలెం లో శనివారం ఆమె పర్యటించారు. ఆయా గ్రామాల్లో రాజకీయ పార్టీల వాల్ పోస్టర్స్, ప్లెక్సీలు, వాల్‌రైటింగ్స్‌ను సిబ్బందితో కలిసి తొలగించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఎన్నికల సి బ్బంది టి.వీరారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.


లావూడితండలో వాల్ రైటింగ్స్ తొలగిస్తున్న అధికారులు